

# నవభూమి కరీంనగర్

అనుబంధం

సోమవారం 04 నవంబర్,2024

www.epaper.navabhoomi.in


## కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన

# హామీలు నెరవేర్చాలి



**కళ్యాణ్‌నగర్, –నవభూమి:** తెలంగాణ రాష్ట్రంలో అధికార ంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల్ని నెరవేర్చా లని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు భూపాల్ డిమాండ్ చేశారు. శనివారం గోదావరిఖని గంగానగర్‌లో సీపీఎం పట్టణ రెండవ మహాభ లను సీపీఎం సీనియర్ నాయకులు నరివిట్ల నరసయ్య జెండావిష్కరించి ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన భూపాల్ మాట్లాడుతూ గోదావరిఖనిలో గత కొన్ని నెలలు గా ఇల్లు లేని నిరుపేదలకు ప్రభుత్వ స్థలాల్లో ఇళ్ళు వేసుకొని ఉంటున్న వారికి తక్షణమే పట్టాలివ్వాలన్నారు. అదేవిధంగా ఈ ప్రాంత అభివృద్ధిలో భాగంగా ప్రభుత్వం ఎస్‌టీపీ ఏర్పా టులో భాగంగా గంగానగర్‌లో తొలగించిన ఇళ్ళ వారికి ఎమ్మెల్యే చొరవ తీసుకొని వెంటనే వారికి స్థలాలు ఇచ్చి పట్టాలివ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఇచ్చిన 6 గ్యారెంటీలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం తప్ప ఏవీ కూడా అమలు కాలేదని విమర్శించారు. వెంటనే ప్రజ లకు ఇచ్చిన వాగ్దానాలను వెంటనే నెరవేర్చా లన్నారు. రైతులకు, వ్యవసాయ కార్మికులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలుచేయాలని డిమాండ్ చేశారు. నిరుద్యోగ సమస్య రాష్ట్రంలో తీవ్రంగా ఉందన్నారు. ప్రతి సంవత్సరం రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేయాలని ఇప్పటివరకు పూర్తిస్థాయిలో చేయలేదన్నారు. ప్రభుత్వం వెంటనే ఆదిశగా కృషి చేయాలని గుర్తు చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ హాస్టళ్ళలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వారి సమస్యలను పరిష్కరించాలన్నారు. తెలంగాణ లోని బొగ్గుబ్లాకులను ప్రైవేట్ పరం చేయకుండా సింగరేణి సంస్థకే అప్పగించే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే కాంట్రాక్ట్ కార్మికులం దరిని రెగ్యులైరేజేషన్ చేయాలని, కనీస సౌక ర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. సింగరేణి ఉద్యోగులకు సొంతిల్లు అమలుచేయాలని, కార్మిక కాలనీల్లో మంచినీటి సౌకర్యం, రోడ్లు, డ్రైనేజీ తదితర సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ప్రతి సింగరేణి ఉద్యోగస్తుల కుటుంబా నికి 250 గజాల స్థలం కేటాయించి 30లక్షల వడ్డి లేని రుణం సింగరేణి యాజమాన్యం ఇవ్వాలన్నారు. భవిష్యత్‌లో గోదావరిఖని ప్రాం తంలో ప్రజల సమస్య పరిష్కారానికి సీపీఎం పార్టీ ముందుండి పోరాడుతుందని తెలిపారు. అందులో ప్రజలందరు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ సభలో యాకయ్య, ముత్యంరావు, మహే శ్వరి, ఎం.రామాచారి, వేల్పుల కుమారస్వామి, మెండె శ్రీనివాస్, మేదరి సారయ్య, వడ్లకొండ నాగమణి, ఉపేందర్, జన్నె కొమురయ్య, భాగ్య లక్ష్మి, సాగర్, రాజమౌళి, తోట నరహరిరావు తది తరులు పాల్గొన్నారు.

# కొనసాగుతున్న పరిశీలన





## కుల గణన సర్వేతో

# సమాజంలో మార్పు



**పెద్దపల్లిటౌన్, –నవభూమి:** కుల గణన సర్వేతో సమాజంలో మార్పుతో పాటు అన్ని వర్గా ల ప్రజల న్యాయం జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్, పెద్దప ల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు పేర్కొన్నా రు. స్థానిక ఆర్కే గార్డెన్‌లో శనివారం కుల గణనపై ఏర్పాటుచేసిన రౌండ్‌టేబుల్ సమావేశంలో మాట్లాడారు. సంక్షేమ ఫలాలతోపాటు రాజకీయంగా, ఆర్థికంగా, విద్య, ఉద్యోగ తదితర అంశాల్లో వాటా లభిస్తుందని వివరిం చారు. రాహుల్‌గాంధీ ఆలోచనల మేరకు సమగ్ర కుల గణన ద్వారా ఇంటింటి సర్వే చేపడుతున్నట్లు తెలిపారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీల విధంగా కుల గణన చేసి ఎన్‌రోల్‌మెంట్ అధికారులతో ప్రతి ఇంటికి గడపకి వెళ్లి సమగ్ర సర్వేఅంశాలను నాయకులకు, కార్య కర్తలకు వివరించారు. పలు కుల సంఘాల నాయ కు లు, మేధావులు కుల గణనపై సలహాలను సూచనలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో రామగుండం మేయర్ అనీల్‌కుమార్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ అం తటి అన్నయ్యగౌడ్, ప్రాథమిక వ్యవసాయ మార్కెట్ కమిటీల చైర్మన్లు ఈర్ల స్వరూప, మినుపాల ప్రకాష్ రావు, మున్సిపల్ కౌన్సిలర్లు, రామగుండం కార్పొరేటర్లు, పెద్దపల్లి, రామగుండం, మంథని, ధర్మపురి నియోజకవ ర్గాల ప్రజలు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయ కులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రసూతి సేవల్లో ఆదర్శం



## ధాన్యం కొనుగోలు కేంద్రాలు వెంటనే ప్రారంభించాలి



**పెద్దపల్లి-నవభూమి:** జిల్లాలో నిర్దేశిం చుకున్న ప్రణాళిక ప్రకారం ధాన్యం కొనుగోలు కేంద్రాలను పూర్తిస్థాయిలో వెంటనే ప్రారంభించాలని రాష్ట్ర పౌర సరఫ రాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి అన్నారు. శనివారం ఆయన హైదరాబాద్ సచివాలయం నుంచి ధాన్యం కొను గోళ్లపై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు ప్రక్రియ ప్రభుత్వానికి అత్యంత ప్రతిష్టాత్మక మని, ఏ చిన్న ఇబ్బంది లేకుండా సమర్ధవంతంగా ధాన్యం కొనుగోలు జరిగేలా జిల్లా కలెక్టర్లు ప్రత్యేకంగా పర్యవేక్షిం చాలని అన్నారు. ప్రభుత్వం కొన్ని వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసి ధాన్యం కొనుగోలు ప్రక్రియ పట్టిందని అన్నారు. సన్న రకం ధాన్యం సాగు ప్రోత్సహించేందుకు ప్రభుత్వం క్వింటాల్ 500 రూపాయల బోనస్ ప్రకటించిందని తెలిపారు. జిల్లాలో రూపొందించుకున్న ప్రణాళికల ప్రకారం దాన్యం కొనుగోలు కేంద్రాలను పూర్తి స్థాయిలో ప్రారంభిం చాలని, కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన ప్యాడీ క్లీనర్, ఇతర సామగ్రి వెంటనే యుద్ధ ప్రాతిపదికన ఏర్పాటు చేయాలని అన్నారు. జిల్లాలో రైస్ మిల్లర్ల వద్ద తాలు పేరుతో ఎటువంటి ధాన్యం కోతలు జరగవద్దని, కొనుగోలు కేంద్రాల వద్ద నాణ్యత ప్రమాణాలు పరిశీలించిన తర్వాత కొనుగోలు చేయాలని, రైతుకు ఎటువంటి నష్టం రావడానికి వీలులేదని మంత్రి స్పష్టం చేశారు. ధాన్యం నాణ్యత ప్రమా ణాలను విస్తృతంగా ప్రచారం చేయాలని, రైతులు ధాన్యా న్ని ఆరబెట్టుకొని కొనుగోలు కేంద్రాలకు తీసుకుని రావాలని మంత్రి సూచించారు. జిల్లాలోని రైస్ మిల్లర్లకు ధాన్యం కేటాయింపు కోసం బ్యాంకు గ్యారంటీ తప్పనిసరి చేస్తూ ప్రభుత్వం నిర్ణయించి ఉత్తర్వులు జారీ చేసిందని, వీటిని కట్టుదిట్టంగా అమలు చేయాలని అన్నారు. రైస్ మిల్లర్లతో సమావేశాలు నిర్వహించాలని, జీవో 27పై చర్చించాలని, రైస్ మిల్లర్లచే బ్యాంక్ గ్యారంటీ సమర్పిస్తామని అండర్ టేకింగ్ తీసుకుని ధాన్యం కేటాయింపు చేయవచ్చని అన్నా రు. రైస్ మిల్లర్లు బ్యాంకు గ్యారంటీ సమర్పించని పక్షంలో జిల్లాలో కొనుగోలు చేసిన ధాన్యం భద్రపరిచేందుకు అవస రమైన మేర గోడౌన్ సన్నద్ధం చేయాలని, ప్రతి జిల్లాలో ధాన్యం కొనుగోలు ఫోన్ నెంబర్‌తో కూడిన గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు చేయాలని అన్నారు. గతంలో ఎన్నడూలేని విధం గా 48 గంటల్లో చెల్లింపులు పూర్తయ్యేలా చూడాలన్నారు. పక్క రాష్ట్రాల ధాన్యం మన కొనుగోలు కేంద్రాలకు రాకుం డా బార్డర్ల వద్ద చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించా రు. ఈ కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ కోయ శ్రీహర్ష, అదనపు కలెక్టర్ వేణు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులు నష్టపోకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

**మంథని-నవభూమి:** మారిన వాతావరణ పరిస్థితుల దృష్ట్యా అకాల వర్షాలతో ధాన్యం తడిసి రైతులు ఎక్కడా నష్టపోకుండా కొను గోలు కేంద్రాల్లో నిర్వాహకులు అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ కోయ శ్రీహర్ష సూచించారు. శనివారం స్థానిక ఏఎంసీలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని, 4వ వార్డులో ఇంటింటి సర్వేను పరిశీలించడంతో పాటు ప్రభుత్వ ఆసుపత్రిని, మాతా శిశు సంరక్షణ కేంద్రాన్ని ఆయన తనిఖీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇంటింటి సర్వే కోసం హౌజ్ లిస్టింగ్ పక్కాగా చేపట్టాలన్నారు. వేరే బృందాలు సైతం సర్వే చేయాల్సి వచ్చినా ఎలాంటి ఇబ్బందులు రాకుండా మ్యాపింగ్ ఉండాలని సూచించారు. ఒక ఇంట్లో రెండు కుటుంబాలు ఉంటే వేర్వేరుగా సర్వేలో వివరాలు సేకరించాలన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో అవసరమైన మేరకు టార్పాలిన్లు, గన్నీ బ్యాగులు అందుబాటులో ఉంచుకోవా లన్నారు. స్థానిక మాతా శిశు ఆరోగ్య కేంద్రం కాంపౌండ్ వాల్ నిర్మాణం పనులు త్వరగా పూర్తిచేయాలని ఆదేశించారు. ఆయుష్మాన్ భారత్‌కు సబంధిం చిన రిజిస్ట్రేషన్ ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో మందులు అందుబాటులో ఉంచాలని సూచించారు. అనంతరం వార్డులను, రికార్డులను తనిఖీ చేశారు. ఆయన వెంట మంథని మున్సిపల్ చైర్‌పర్సన్ పెం డ్రి రమ-సురేష్‌రెడ్డి, అధికారులు ఉన్నారు.

## కొలతల్లో వ్యత్యాసం..

# కల్తీపై అనుమానం

**ఎల్లారెడ్డిపేట:-నవభూమి:** ఓ బంకులో పనిచేయని ఎయిర్‌ఫిల్లింగ్ యంత్రం ఇటీవల ఓ వ్యక్తి ఎల్లారెడ్డిపేట మండలంలోని పెట్రోలు బంకుకు వెళ్లాడు. తన వాహనం దిగకుండానే రూ.700 డీజిల్ పోయించుకున్నాడు. కారులోని ఇంధన మీటరును పరిశీలిస్తే ముళ్లు ఎరుపురంగు గీతలోనే చూపించింది. అనుమానం వచ్చిన అతను డీజిల్ పోసే యంత్రంలో రీడింగ్‌ను పరిశీలించగా కేవలం రూ.70 మాత్రమే పోసినట్లు గుర్తించి, సిబ్బందితో వాగ్వాదానికి దిగాడు. దీంతో మిగిలిన రూ.630 డీజిల్ పోశారు. ఎల్లారెడ్డిపేట సమీపంలో ఉండే ఓ పెట్రోలు బంకులో కొందరు ప్లాస్టిక్ డబ్బాలో లీటరు పెట్రోలు పోయించుకున్నారు. పరిశీలించగా కిందిభాగాన సగం వరకు నీరు కనిపించింది. కొందరికి మిల్లీలీటర్ల వరకు నీరొస్తే, మరికొందరికి ఏకంగా 500 మి.లీటర్ల వరకు కనిపించింది. ఇదేమిటని ప్రశ్నిస్తే ఎవరికి చెప్పుకుంటారో చెప్పుకొండంటూ వినియోగదారులను బెదిరించారు. పెట్రోలు నింపిన ప్లాస్టిక్ సీసా అడుగుభాగాన నీరు జిల్లాలోని పెట్రోలు బంకుల్లో ఈ విధంగా అక్రమాలు చోటుచేసుకుంటున్నాయి. సంబంధితశాఖ అధికారులు, ఆయా కంపెనీల ప్రతినిధుల పర్యవేక్షణ లేకపోవడంతో బంకు యజమానులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. ఇంధనం కూడా కల్తీ జరుగుతోందనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. బంకుల్లో పనిచేసే సిబ్బంది వివిధ రకాల చిట్కాలను ఉపయోగిస్తూ వినియోగదారులను మోసగిస్తున్నారనే ఆరోపణలు మిన్నంటుతున్నాయి. పెట్రోలు, డీజిల్ నాణ్యత, పరిమాణంలో తేడాను ప్రశ్నిస్తే యజమానులు బెదిరింపులకు పాల్పడుతున్నారు. నాణ్యత పరీక్షించేందుకు ససేమిరా పెట్రోలు బంకుల్లో వినియోగదారులకు ఉచితంగా కలిపించాల్సిన కనీస వసతులు నామమాత్రంగా అందుతున్నాయి. బంకుల్లో ఎయిర్‌ఫిల్లింగ్ యంత్రాలను ఏర్పాటుచేసి, వాహనాల్లో గాలి నింపేందుకు ఓ వ్యక్తిని నియమించాలి. కానీ అనేకచోట్ల ఆయా యంత్రాలు పనిచేయడంలేదు. బంకుల్లో సేవలు నచ్చకపోతే కంపెనీ అధికారులకు ఫిర్యాదు చేసేందుకు




ఫిర్యాదు పెట్టెలను ఏర్పాటు చేయాల్సి ఉండాలనే నిబంధనలను గాలికొదిలేస్తున్నారు. సంబంధిత బిల్లులను సిబ్బంది కొన్నిచోట్ల ఇవ్వడం లేదు. ఇంధన నాణ్యతను వినియోగదారులు పరీక్షించేందుకు ససేమిరా అంటున్నారు. నిబంధనలు పాటించకుంటే లైసెన్స్ రద్దు పెట్రోలు, డీజిల్ బంకుల యజమానులు ప్రభుత్వ నిబంధనలను కచ్చితంగా పాటించాలి. అలా జరగని పక్షంలో చర్యలు తీసుకుంటాం. బంకుల్లో వినియోగదారులకు ఉచితంగా అందించే కనీస సౌకర్యాలను తప్పకుండా కలిపించాలి. అక్రమాలపై వినియోగదారుల ఫిర్యాదు నిజమని తేలితే చర్యలు చేపడతాం. అవసరమైతే లైసెన్స్ రద్దుకు ప్రభుత్వానికి సిఫారసు చేస్తాం.

# కొనసాగుతున్న పరిశీలన

**కోరుట్ల-నవభూమి:** ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా లేఅవుట్ క్రమబద్ధీకరణ పథకం(ఎల్‌ఆర్‌ఎస్) ద్వారా అక్రమ లేఅవుట్ స్థలాల క్రమబద్ధీకరణకు అవకాశం కల్పించింది. 2020లో స్వీకరించిన దరఖాస్తులకు సంబంధించి లేఅవుట్లను క్రమబద్ధీకరంచుకునే వీలుంది. గతంలో రూ.1000 చెల్లించి దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు మాత్రమే ఇది వర్తిస్తుంది. మూడున్నరేళ్ల కిందట అక్రమ లేఅవుట్ల క్రమబద్ధీకరణ చేపట్టేందుకు అప్పటి ప్రభుత్వం చర్యలు చేపట్టగా కోర్టులో వ్యాజ్యాలు దాఖలు కావడంతో ప్రక్రియ నిలిచిపోయిన విషయం తెలిసిందే. దేవాదాయశాఖ, వక్ఫ్, ప్రభుత్వ, కోర్టులో కేసులున్న భూములు మినహా ఇతర లేఅవుట్లను క్రమబద్ధీకరించుకోవచ్చు. జిల్లాలోని జగిత్యాల, కోరుట్ల, మెట్‌పల్లి, ధర్మపురి, రాయికల్ పురపాలికల్లో 2020లో మొత్తం 26,644 దరఖాస్తులు సమర్పించారు. రెండు నెలలుగా ఎల్‌ఆర్‌ఎస్ కోసం అధికార యంత్రాంగం చర్యలు చేపట్టింది. గతంలో దరఖాస్తు చేసుకున్న వారికి సమాచారం అందించి ప్లాట్లు, భూములను క్రమబద్ధీకరించుకోవాలని సూచిస్తున్నారు. ఇందుకోసం పురపాలిక కార్యాలయాల్లో మున్సిపల్, రెవెన్యూ, నీటిపారుదలశాఖ అధికారులు ప్రత్యేక కేంద్రాలను ఏర్పాటు చేసి దరఖాస్తుల పరిశీలన చేపడుతున్నారు. ఎల్‌ఆర్‌ఎస్ దరఖాస్తులను ముందుగా రెవెన్యూ, నీటిపారుదలశాఖల అధికారులు పరిశీలించి దరఖాస్తుల్లో చూపించిన ప్లాట్లు, భూముల సర్వే నంబర్లు ప్రభుత్వ భూములు, చెరువులు, కాలువల భూముల జాబితాలో లేవని తేల్చి సరైనవని గుర్తించి ఓకే చెబితేనే పురపాలకశాఖ టౌన్‌ప్లానింగ్ అధికారులు ఆమోదించాల్సి ఉంటుంది. డిసెంబర్ చివరి వరకు దరఖాస్తుల పరిశీలన పూర్తిచేసి లబ్ధిదారులు భూములను క్రమబద్ధీకరణ చేసుకునేలా చర్యలు తీసుకోవాలని జిల్లా అధికారులు ఆదేశాలు జారీ చేశారు. ఎల్‌ఆర్‌ఎస్ కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులు పత్రాలను తీసుకొని రావాలని సమాచారం ఇచ్చినా చాలామంది రావడం లేదని అధికారులు చెబుతున్నారు. ఎల్‌ఆర్‌ఎస్ దరఖాస్తులను అమోదించుకుంటే ఇళ్ల నిర్మాణ సమయంలో అనుమతులు సులువుగా రావడంతోపాటు రుసుం చాలా వరకు తగ్గుతుందని అధికారులు దరఖాస్తుదారులకు అవగాహన కల్పిస్తున్నారు. ఇప్పటివరకు కేవలం 885 దరఖాస్తులను మాత్రమే ఆమోదించారు. సరైన పత్రాలు లేని దరఖాస్తులు 7 వేలకుపైగా ఉన్నాయి. 650 దరఖాస్తులను తిరస్కరించారు. సుమారు 16 వేలకుపైగా దరఖాస్తులు పరిశీలనలో ఉన్నాయి. ఎల్‌ఆర్‌ఎస్ దరఖాస్తుల పరిశీలనకు సిబ్బంది కోరత ఉంది. మెట్‌పల్లి, రాయికల్, ధర్మపురి పురపాలక సంఘంలో పూర్తిస్థాయి పట్టణ ప్రణాళిక విభాగం అధికారులు లేరు. ఇక్కడ జగిత్యాల, కోరుట్ల, నిజామాబాద్ మున్సిపల్ టౌన్‌ప్లానింగ్ అధికారులను ఇన్‌ఛార్జ్‌లుగా నియమించారు. వారు వారి పనులు చేస్తూనే ఇక్కడా పని చేయడం ఇబ్బందికరంగా మారింది. వీరితోపాటు రెవెన్యూ, నీటిపారుదశాఖ అధికారులకు ఎల్‌ఆర్‌ఎస్ దరఖాస్తుల పరిశీలన బాధ్యతలు అప్పగించడంతో పని ఒత్తిడితో పూర్తిస్థాయిలో దృష్టి కేంద్రీకరించడం లేదు.



## ధాన్యం దళారుల పాలు!





**గంగాధర–నవభూమి:** రైతు ఆరుగాలం కష్టపడి పండించిన పంటను అమ్ముకునేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కేంద్రాలకు ధాన్యం తరలించినా తూకం వేసేందుకు ముందుకు రావడం లేదు.ఫలితంగా నాలుగు రోజుల కిందట కురిసిన అకాల వర్షానికి ధాన్యం తడిసి తేమ పెరగ్గా.. ఇప్పటికీ రైస్‌మిల్లుల కేటాయింపు జరగక నిర్వాహకులు క్వింటా ధాన్యం తూకం వేయలేదు. ఇక రైతులు కూడా చేసేదేమిలేక కల్లాల్లోనే ధాన్యం అమ్ముకుంటున్నారు. దసరాకు ముందు కోతలు పూర్తి చేసిన రైతులు కేంద్రాలకు తరలించగా దీపావళి పండుగ తర్వాతైనా కొనుగోలు చేస్తారని ఆశించారు. కానీ.. అడుగు ముందుకు పడకపోవడంతో వ్యాపారులకు అమ్ముకోవడం ప్రారంభించారు. వరికోతలు ముమ్మరమైనప్పటికీ.. యాసంగి సాగు ముంచుకొస్తున్నప్పటికీ అధికారుల్లోగానీ, పాలకుల్లోగానీ చలనం లేదు. జిల్లాలో 2.74 లక్షల ఎకరాల్లో వరిసాగు చేపట్టగా 5.67 లక్షల మెట్రిక్ టన్నుల దిగుబడి అంచనా వేశారు. ఇందుకనుగుణంగా జిల్లా వ్యాప్తంగా 340 కొనుగోలు కేంద్రాలు నెలకొల్పగా చాలాచోట్ల ఇప్పటికే ప్రారంభించారు. అయితే ఎక్కడా ధాన్యం కొనుగోలు చేయడం లేదు. ఈ సమయంలో వాతావరణ పరిస్థితులు రైతులకు అశనిపాతంగా మారాయి. రైస్‌మిల్లర్లు, ప్రైవేటు వ్యాపారులు కూడా రైతుల అవసరాన్ని అవకాశంగా తీసుకుని సొమ్ము చేసుకుంటున్నారు. క్వింటాలుకు రూ.1850 నుంచి రూ.2 వేల వరకు ఇస్తూ ధాన్యం తీసుకుంటున్నారు. నష్టపోతున్నామని తెలిసినా చేసేదేమిలేక రైతులు ధాన్యం అమ్ముకుంటున్నారు. జమ్మికుంట, రామడుగు, చొప్పదండి మండలాల్లోని కేంద్రాల నుంచి ఇప్పటికే పలువురు రైతులు వ్యాపారులకు తమ ధాన్యం అమ్ముకున్నారు. పాలకులు, అధికారులు చొరవ చూపి కేంద్రాల్లో ధాన్యం తూకం వేయాలని రైతులు వేడుకుంటున్నారు.

## చేతిలో అధికారం.. అవినీతి పందేరం

**సిరిసిల్ల –నవభూమి:** జిల్లాలోని కొంతమంది ప్రభుత్వ అధికారులు ప్రతి పనిని పైసాతో ముడిపెడుతూ అందినకాడికి దండుకుంటున్నారనే ఆరోపణలున్నాయి.ఇలా కొందరు నిబంధనలకు తూట్లు పొడుస్తూ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. ఇసుక వేబిల్లుల జారీ, అక్రమ భూ పట్టాలు, రుణాల మంజూరు.. ఇలా ఒకటేమిటీ అన్ని ప్రభుత్వ శాఖల్లోనూ చాపకింద నీరులా అవినీతి ప్రవాహం కొనసాగుతుంది. ఈ వ్యవహారంపై కలెక్టర్ ప్రత్యేక దృష్టి సారించారు. విధుల నిర్వహణలో నిర్లక్ష్యం చేస్తున్న వారిపై లోతుగా అధ్యయనం చేస్తున్నారు. ఇప్పటికే కలెక్టరేట్‌లోని పలు విభాగాల్లో ఏళ్ల తరబడి విధులు నిర్వహిస్తున్నవారిలో పలుమార్పులు చేశారు.ఇటీవలి ఉదంతాలు కలెక్టరేట్‌లోని ఓ సెక్షన్ సూపరింటెండెట్ ఇటీవల సస్పెండ్ అయ్యారు. ఆయన చందుర్తి తహసీల్దార్‌గా పనిచేసిన సమయంలో బోయినపల్లి మండలం అనంతపల్లికి చెందిన ఒకరి భూ దస్త్రాలతో ధరణిలో 1.20 ఎకరాలను.. చందుర్తి మండలానికి చెందిన మరొకరికి రిజిస్ట్రేషన్ చేశారు. సొంతభూమి కలిగిన వ్యక్తి రుణం కోసం బ్యాంకుకు వెళ్లగా.. ఇతరులకు పట్టా అయినట్లు తెలిసింది. బాధితుడు న్యాయస్థానాన్ని ఆశ్రయించడంతో.. తహసీల్దార్‌పై సస్పెన్షన్ వేటు పడింది. ఈ అక్రమ రిజిస్ట్రేషన్‌కు సహకరించిన కార్యాలయ సిబ్బందిపై లోతుగా విచారణ చేస్తున్నారు. చందుర్తి పరిధిలోని అక్రమ భూ రిజిస్ట్రేషన్లపై బాధితులు ఫిర్యాదు చేయాలని సీఐ వెంకటేశ్వర్లు కోరారు.

# ప్రసూతి సేవల్లో ఆదర్శం

**గోదావరిఖని –నవభూమి:** గోదావరిఖని ప్రభుత్వ సార్వజనిక ఆసుపత్రిలో ప్రసవాల సంఖ్య పెంచేందుకు ప్రసూతి విభాగం తీసుకుంటున్న చర్యలు సత్ఫలితాలనిస్తున్నాయి. ఈ ఏడాది జూన్‌లో కేవలం 129 ప్రసవాలు జరుగగా అక్టోబర్‌లో 213 ప్రసవాలు జరగడమే ఇందుకు నిదర్శనం. 100 పడకల సామర్థ్యంతో ప్రాంతీయ ఆసుపత్రిగా ఉన్నప్పుడు నెలకు 400కు పైగా ప్రసవాలతో రాష్ట్రస్థాయి రికార్డు సాధించారు. అప్పట్లో పెద్దపల్లి, మంథని, మంచిర్యాల తదితర ప్రాంతాల నుంచి అత్యధికంగా గర్భిణులు ప్రసవం కోసం గోదావరిఖని ఆసుపత్రికి రావడంతో ప్రసవాల సంఖ్య గణనీయంగా ఉండేది. ప్రస్తుతం ఆయా ప్రాంతాల్లోనూ మాతాశిశు ఆరోగ్య కేంద్రాలను ఏర్పాటు చేయడంతో గోదావరిఖని ఆసుపత్రికి వచ్చే వారి సంఖ్య తగ్గుముఖం పట్టింది. గోదావరిఖని ఆసుపత్రిలో సదుపాయాలను మరింతగా పెంపొందించడంతో పాటు ప్రసూతి విభాగంలోని వైద్యులు, వైద్య సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ వహించడంతో అక్టోబరులో ప్రసవాల సంఖ్య పెరిగింది. నవజాత శిశువులకు కార్పొరేట్ తరహాలో వైద్య సేవలందించేలా ఐసీయూతో పాటు మెరుగైన సదుపాయాలు ఉండటంతో



చాలామంది చికిత్స కోసం ఇక్కడికి వచ్చేందుకు ఆసక్తి చూపుతున్నారు. సహజ ప్రసవాల విభాగం(లేబర్ రూమ్)లో పడకల సంఖ్య సరిపోకపోవడంతో అత్యాధునిక వసతులతో అయిదు పడకలతో లేబర్ రూమ్‌ను ఏర్పాటు చేసేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. సహజ ప్రసవాలను పెంచడంపై ఆసుపత్రి వర్గాలు దృష్టి సారించాల్సి ఉంది. కార్పొరేట్ తరహా సదుపాయాలు గోదావరిఖనిలోని ప్రభుత్వ సార్వజనిక ఆసుపత్రిలో కార్పొరేట్ తరహా సదుపాయాలు కల్పిస్తున్నాం. ప్రసూతి విభాగంలో ప్రత్యేకంగా ఐసీయూ సేవలందిస్తున్నాం. ఈ విభాగంలోని వైద్యులు, సిబ్బంది కృషి అభినందనీయం. రామగుండం నగరపాలక ప్రాంతంతో పాటు పరిసర ప్రాంతాల ప్రజలు ఈ సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలి.

## ఫలితాల్లో ప్రథమం..

# వసతులు అధ్వానం

**ధర్మారం –నవభూమి:** గురుకుల పాఠశాలల్లో నాణ్యమైన విద్య, భోజనం, వసతి అందుతుందని అందరూ భావిస్తారు. ప్రభుత్వ యాజమాన్యంలోని గురుకులాల్లో ఇందుకు భిన్నమైన పరిస్థితి. మౌలిక వసతుల కొరతతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. కార్పొరేట్‌కు దీటుగా ఫలితాలు సాధిస్తున్నా అసౌకర్యాలతో అవస్థలు పడుతున్నారు. దాతలు, తల్లిదండ్రుల సాయంతో చిన్న చిన్న పనులు చేయించుకుంటూ కాలం వెల్లదీస్తున్నారు.నేలబారు చదువులు నందిమేడారం గురుకులంలో అయిదు నుంచి ఇంటర్మీడియట్ వరకు 640 ఖాళీలుండగా 553 మంది విద్యార్థులు చదువుతున్నారు. అయిదో తరగతి రెండు సెక్షన్ల విద్యార్థులు నేలపై కూర్చునే పాఠాలు వినాల్సి వస్తోంది. ఇంటర్ విద్యార్థులకు మాత్రమే పడకలున్నాయి. మిగతా విద్యార్థులు నేలపైనే పడుకుంటున్నారు. అయిదో తరగతి విద్యార్థులు తరగతి గదిలోనే నిద్రించాల్సి వస్తోంది. గదిలో పడుకోవడానికి స్థలం సరిపోవడం లేదని విద్యార్థులు వాపోయారు. అరకొర వసతుల్లోనూ ఏటా ఇంటర్, పదో తరగతి ఫలితాల్లో ఇక్కడి విద్యార్థులే జిల్లా స్థాయిలో మొదటి స్థానంలో నిలుస్తుండటం విశేషం.మంచాలు వేసేందుకు చోటేదీ! మల్యాల మండలం తాటిపల్లి బాలికల గురుకులంలో 630 మంది విద్యార్థులున్నారు. గదులు సరిపడా లేకపోవడంతో తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. పడుకునేందుకు మంచాలున్నా వేసేందుకు గదులు లేక పక్కన పెట్టారు. మంచాలను కలిపి వేసి దగ్గర దగ్గరగా పడుకుంటున్నారు. ఏటా ఈ గురుకుల విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో అత్యుత్తమ మార్కులు సాధిస్తున్నారు. పాత డార్మీటరీ భవనానికి తాత్కాలిక మరమ్మతులు చేసి ప్రయోగశాలగా మార్చుకున్నారు. నీటిపారుదల శాఖ సిబ్బందికి చెందిన క్వార్టర్లలో అయిదు, ఆరు తరగతులకు సంబంధించిన నాలుగు సెక్షన్లు నిర్వహిస్తున్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా నేరెళ్ల, మాజీ ప్రధాని పీవీ స్వగ్రామమైన వంగర గురుకులాల్లో వసతులకు ఇబ్బంది లేదు.తాత్కాలిక అధ్యాపకులతో ఇంటర్ పాఠాలు రాష్ట్ర ప్రభుత్వ నిర్వహణలో మొత్తం 35 గురుకులాలున్నాయి. వీటిలో 20 బాలికలవి కాగా 15 బాలురవి.ఉమ్మడి జిల్లాలో భీమదేవరపల్లి మండలం వంగర, ధర్మారం మండలం నందిమేడారం, సిరిసిల్ల మండలం నేరెళ్ల, మల్యాల మండలం తాటిపల్లి, కోరుట్ల మండలం పెద్దాపూర్‌లలో గురుకులాలున్నాయి.ఈ గురుకులాలను 2018లో రాష్ట్ర ప్రభుత్వం ఇంటర్మీడియట్ స్థాయికి అప్‌గ్రేడ్ చేసింది. ఇందుకు తగ్గట్టు మౌలిక వసతులు లేవు.తరగతుల నిర్వహణ, వసతి, ప్రయోగశాలల నిర్వహణకు సరిపడా గదులు లేక విద్యార్థులు అసౌకర్యానికి గురవుతున్నారు.ఇటీవల పెద్దాపూర్ గురుకులంలో విద్యార్థి పాముకాటుకు గురైన తర్వాత అక్కడ వసతులు మెరుగయ్యాయి.ఇంటర్మీడియట్ కోర్సులు ప్రారంభించినా పూర్తి స్థాయి అధ్యాపకులను నియమించకపోవడంతో తాత్కాలిక, అతిథి అధ్యాపకులతో బోధన చేయిస్తున్నారు.ఇతర యాజమాన్యాల్లో నిర్వహిస్తున్న గురుకులాల కంటే మంచి ఫలితాలు వస్తున్నా వసతులు కల్పించడం లేదు.బడ్జెట్‌లో కేటాయించారు గురుకులాల్లో తరగతి గదుల నిర్మాణం, మంచాలు, బెంచీలు తదితర అవసరాలకు నిధులపై ప్రభుత్వానికి నివేదించగా బడ్జెట్‌లో కేటాయించారు. అవసరమైన గురుకులాల నుంచి ఇప్పటికే మాకు ప్రతిపాదనలు అందాయి. ఇంటర్ సబ్జెక్టుల బోధనకు జూనియర్ లెక్చరర్ల నియామకంపై ప్రభుత్వాన్ని కోరాం. త్వరలోనే ఈ సమస్య పరిష్కారమయ్యే అవకాశం ఉంది.

